క్లుప్తంగా

శాకంబరీ దేవిగా దారగంగమ్మ


శాకంబరీ దేవిగా భక్తులకు దర్శనమిస్తున్న దారగంగమ్మ

శృంగవరపుకోట: ఆషాఢ మాసం సందర్భంగా ఎస్.కోట గ్రామ దేవత దారగంగమ్మ భక్తులకు శాకాంబరీ దేవిగా మంగళవారం దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మ వారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు.అర్చకులు భక్తులతో ప్రత్యేక పూజలు చేయించారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం


వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న నాయకులు, కళాశాల సిబ్బంది

గుర్ల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు తాగునీటి కోసం సుమారు రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణ రాజు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పొట్నూరు సన్యాసినాయుడు మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా డీవీఈఓ సురేష్,ప్రిన్సిపాల్ రామకృష్ణ , జేసీ ఎస్ కన్వీనర్ బెల్లాన బంగారునాయుడు, తో ట తిరుపతిరావు, ఇజ్జిరోతు ప్రసాద్ పాల్గొన్నారు.

14న మెగా జాబ్‌మేళా

గజపతినగరం: ఏపీ స్కిల్ డవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన మండల కేంద్రంలోని పురిటిపెంట ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య తెలిపారు. జాబ్‌మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్లను స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాల యంలో ఎమ్మెల్సీ డాక్టర్ పి.వి.వి.సూర్య నారాయణరాజు (పి.సురేష్ బాబు)తో కలిసి మంగళవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఏటా నియోజకవర్గ స్థాయిలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. 14న ఉదయం 9 గంటలకు జాబ్ మేళా ప్రారంభమవుతుందని, 16 కంపెనీల ప్రతినిధులు హాజరై ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు.బీటెక్, ఎంబీఏ, బీఎస్సీ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, బీబీఎం, ఎంకామ్, ఇంటర్, 10వ తరగతి (పాస్, ఫెయిల్) చదివిన వారు అర్హులని తెలిపారు. అరబిందో ఫార్మా, డెక్కన్ ఫైన్ కెమికల్స్, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్, అపోలో ఫార్మసి, నవతా ట్రాన్స్‌పోర్ట్, ముత్తూట్ ఫైనాన్స్ తదితర కంపెనీల్లో ఉద్యోగాల కోసం నిర్వహించే ఈ జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ, యువకులు వినియోగించుకోవాలని సూచించారు. జెడ్పీటీసీ తవుడు, నాయకులు బి.త్రినాథరావు, ఎం.సురేష్, ఆర్.సురేష్, ఎస్.పైడిరాజు,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓలకు సన్మానం


ఎంఈఓలను సన్మానిస్తున్న పీఆర్టీయూ సంఘ నాయకులు

మెరకముడిదాం: ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మండల విద్యాశాఖ అధికారి(ఎంఈ ఓ) -1 ఎం.చంద్రశేఖర్, ఎంఈఓ-2 ఎం.ప్రసాద్‌ను పీఆర్టీయూ మండలశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్సీలో మంగళవారం ఘనంగా సన్మానించారు. పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆల్తిరాంబాబు, ఆ సంఘం నాయకులు ఆర్.సింహాద్రి, శ్రీహరి పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని వారిపై కేసులు


బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు

చీపురుపల్లి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో, రేషన్ లబ్ధిదారులకు సరుకుల పంపిణీలో నిబంధనలు పాటించనివారిపై కేసులు నమోదు చేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి.కాంతారావు అధికారులకు సూచించారు. చీపురుపల్లి ఎంఎల్ఎస్ పాయింట్‌తో పాటు పలు ఎండీయూ వాహనాలు, పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో మంగళవారం ఆయన తనిఖీలు చేశారు. ఎంఎల్ఎస్ పాయింట్‌లో సరుకుల నిల్వలను, నాణ్యతను పరిశీలించారు. స్టాకు వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలని గొడౌన్ ఇన్‌చార్జికి సూచించారు. జి.అగ్రహారం వద్ద ఎండీయూ వాహనాన్ని పరిశీలించగా అందులో వివరాలకు తగిన విధంగా రైస్ బ్యాగ్‌లు, పంచదార బ్యాగ్‌లు లేకపోవడంతో కేసు నమోదు చేయాలని పౌరసరఫరాలశాఖ అధికారులకు సూచించారు. కర్లాం రేషన్ దుకాణంలో స్టాకు వివరాలతో పోల్చుకుంటే ఆరు రైస్ బ్యాగ్‌లు తక్కువ ఉండడంతో ఆ డిపో డీలర్‌పై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.స్టోర్ రూంలో అదనంగా 400 గుడ్లు ఉండడంతో పాఠశాల ఇన్‌చార్జికి మెమో జారీ చేయాలని ఎంఈఓకు సూచించారు.

సామాన్యులకు సేవకులు

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పిన గ్రామవలంటీర్ వ్యవస్థ సామాన్యుడికి సేవకుడిగా పనిచేస్తోంది. ప్రతీ యాభై కుటుంబాలకు ప్రభుత్వం ఓ గ్రామ వలంటీర్‌ను నియమించింది. వీరు ఆ యాభై కుటుంబాల్లో అర్హులకు ఇంటి వద్దకే పథకాలు అందిస్తున్నారు. అవ్వాతాతలకు, దివ్యాంగులు, వితంతువులకు ప్రతీ నెలా ఒకటో తేదీన ఉదయాన్నే ఇంటి తలుపుతట్టి పింఛన్ అందిస్తున్నారు. వలంటీర్ల సేవలపై ప్రజలంతా సంతృప్తి వ్యక్తం చేస్తుంటే...ఓర్వలేని విపక్షాలు జీర్ణించుకోలేక దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయి. ప్రతి పక్షాల తీరుని ప్రజలు అసహ్యించుకుంటున్నారు. వలంటీర్ల సేవలకు జనం జైకొడుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్

వలంటీర్ వల్లే తెలుసుకోగలుగుతున్నాం



ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన ప్రతీ సమాచారం గ్రామ వలంటీర్ మాకు తెలియజేస్తున్నారు. పథకాలకు మాతో వలంటీరే దరఖాస్తు చేయిస్తున్నారు. ఈబీసీ నేస్తం తదితర పథకాలకు మా వలంటీర్ ద్వారానే దరఖాస్తు చేసుకుని పథకాల ద్వారా లబ్ధి పొందాం.

– కొలుకూలూరు కృష్ణవేణి, సోమలింగాపురం, మెరకముడిదాం మండలం

ఇంటికి వచ్చి పథకాలు అందిస్తున్నారు



వలంటీర్లు ఇంటికి వచ్చి సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. ప్రభుత్వ సేవల గురించి తెలియజేస్తున్నారు. సమస్యలు ఉంటే వాటిని సచివాలయ సిబ్బంది, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి చొరవ చూపిస్తున్నారు. వలంటీర్ వ్యవస్థతో సామాన్య ప్రజలందరికీ మేలు జరుగుతోంది.

– నడుపూరు అప్పలనాయుడు, ఆనందపురం, గుర్ల మండలం.

అధికారుల వద్దకు వెళ్లాల్సిన పని తప్పింది



మా గ్రామ వలంటీర్ గోవింద్ నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు. పథకాలను మాకు సక్రమంగా అందేలా చూస్తున్నా రు. నాకు ప్రతీ నెల ఒకటో తేదీన ఉదయాన్నే ఇంటికి వచ్చి రూ. 2,750 వితంతు పింఛన్ అందిస్తున్నారు. వలంటీర్లు ఉండడం వల్ల పథకాలతో పాటు ప్రభుత్వ సేవల కోసం అధికారుల వద్దకు వెళ్లాల్సిన పని తప్పింది.

– మీసాల అన్నపూర్ణ, వంగపల్లిపేట, చీపురుపల్లి మండలం

వలంటీరే దరఖాస్తు చేశారు



ప్రభుత్వం వలంటీర్లను నియమించడం వల్ల మాకు చాలా కష్టాలు తప్పాయి. ఇంటికే సంక్షేమ పథకాలు అందుతున్నాయి. చర్మ కళాకారుల పింఛన్ కోసం నాతో మా వలంటీరు రామప్పుడు దరఖాస్తు చేసి, పింఛన్ వచ్చేలా చూశారు. ఇప్పుడు ప్రతీ నెల ఒకటో తేదీన అతనే ఇంటికి వచ్చి పింఛన్ డబ్బులు అందిస్తున్నాడు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో అర్హత ఉన్న అన్నింటినీ మా కుటుంబానికి వచ్చేలా చూస్తున్నారు.

– ఉప్పాడ ఆదినారాయణ, కుమరాం, చీపురుపల్లి మండలం

ఇబ్బందులు తప్పాయి



నాకు కంటి చూపులేదు. మంచానికే పరిమితమయ్యాను. గతంలో పింఛన్ డబ్బుల కోసం పంచాయతీ కార్యదర్శి ఎక్కడికి రమ్మంటే అక్కడికి ఇబ్బందులుపడుతూ వెళ్లా ల్సి వచ్చేది. జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఆ ఇబ్బందులు తప్పాయి. మా వలంటీర్ పచ్చమట్ల శివ ప్రతీ నెల 1వ తేదీన ఉదయాన్నే ఇంటికి వచ్చి పింఛన్ డబ్బులు అందిస్తున్నారు. వలంటీర్ ఉండడం వల్లే ఇంటివద్ద పింఛన్ అందుకోగలుగుతున్నాను. వలంటీర్లు వచ్చాక మాలాంటి వారి కష్టాలు తీరాయి.

– కొలుకులూరు వెంకాయమ్మ, సోమలింగాపురం, మెరకముడిదాం మండలం

ఎంతో మేలు జరిగింది



నాకు పూర్వం నుంచి వైఎస్సార్ అభయ హస్తం పథకంలో భాగంగా నెలకు రూ.500 పింఛన్ వచ్చేది. తర్వాత రోజుల్లో నా భర్త మృతి చెందాడు. వితంతు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఏ ఆధారాలు లేకపోవడంతో పింఛన్ రాలేదు. మా వలంటీర్ పావనికి ఈ విషయం చెప్పాను. తనే సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఫించన్ మంజూరయ్యే విధంగా కృషి చేసింది. చాలా సంతోషంగా అనిపించింది. నేను ఎక్కడికీ వెళ్లలేదు. కేవలం వలంటీర్ చేసిన కృషి, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విధానాలతోనే పింఛన్ మంజూరయ్యింది.

– మేడిగ రామలక్ష్మి, వంగపల్లిపేట, చీపురుపల్లి మండలం.

పవన్ రాజకీయాలకు పనికిరాని వ్యక్తి

- గ్రామ వలంటీర్లపై పవన్‌వి అనుచిత వాఖ్యలు
- వలంటీర్లకు ఆయన క్షమాపణ చెప్పాల్సిందే
- ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, పక్కన ఎమ్మెల్సీ సురేష్ బాబు

గజపతినగరం: జనసేన నాయకుడు పవన్ కల్యాణ్ సినిమాలకు తప్ప రాజకీయాలకు అసలు పనికిరారని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డాక్టర్ పి.వి.వి.సూర్యనారాయణరాజు (సురేష్ బాబు)తో కలిసి మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించా రు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎంతోమంది రాజకీయ నాయకులు ఉన్నారని, కానీ ఏ ఒక్కరూ పవన్ కల్యాణ్ అంతనీచంగా, అసభ్యకరంగా మాట్లాడం లేదని మండిపడ్డారు. గ్రామ వలంటీర్ వ్యవస్థపై పవన్ చేసిన అనుచిత వాఖ్యలు ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు. వలంటీర్లు నిస్వార్థంగా అందిస్తున్న సేవల వల్ల ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డికి ప్రజల్లో పెరుగుతున్న ఆధరణ, అభిమానాన్ని చూసి ఓర్వలేక చంద్రబాబునాయుడు, పవన్ కలిసి వలంటీర్ వ్యవస్థపై చేస్తున్న కుట్ర రాజకీయాలను ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. చంద్రబాబును నమ్ముకుంటే మూడు పూటలా అన్నం పెడుతున్న సినీ ఇండస్ట్రీలో కూడా పవన్ తన స్థానం, అభిమానుల ను కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. వలంటీర్ల గురించి కేంద్రం నిఘా వర్గాలు ఏం చెప్పాయో దమ్ము, ధైర్యం ఉంటే ఆధారాలతో బయట పెట్టాలని పవన్‌కు సవాల్ విసిరారు. ఇప్పటికైనా వలంటీర్లకు పవన్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

వలంటీర్లపై నీచమైన వాఖ్యలు తగవు

ఎమ్మెల్సీ సురేష్‌బాబు మాట్లాడుతూ నిస్వార్థంగా సేవలందిస్తున్న వలంటీర్లపై పవన్ కల్యాణ్ అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రతీ ఇంటి తలుపుతట్టి ప్రభుత్వ పథకాలను చేరవేస్తున్న గ్రామ వలంటీర్లపై నీచంగా మాట్లాడం సరికాదని అన్నారు. వలంటీర్ వ్యవస్థను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. పవన్ మాత్రం రాజకీయం కోసం వలంటీర్లపై నిరాధార ఆరోపణలు చేయడం ఏమాత్రం మంచి పద్ధతి కాదని అన్నారు. విలేకరుల సమావేశంలో జెడ్పీటీసీ గార తవుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బెల్లాన త్రినాథరావు, మండల సురేష్, సామంతుల పైడిరాజు, రేగ సురేష్(గోవింద), జేసీఎస్ మండల కన్వీనర్ కనకల సుబ్రహ్మణ్యం, నాయకులు కె.రామునాయుడు, బి.రాంబాబు,ఏ.రామునాయుడు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే సేవలు

‘జగనన్న సురక్ష’ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సేవలన్నీ ప్రజలకు ఇంటి వద్దనే అందుతున్నాయని ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు అన్నారు. గజపతినగరం,ఎస్.కోట, చీపురుపల్లి నియోజకవర్గాల్లో ‘జగనన్న సురక్ష’ క్యాంపులు కొనసాగుతున్నాయి. గజపతినగం మండలంలోని మధుపాడ, పాతబగ్గాం, బొండపల్లి మండలంలోని కొండకిండాం, రాచకిండాం,కొత్తవలస మండలంలోని కంటకాపల్లి, కాటికాపల్లి,లక్కవరపుకోట మండలంలోని మల్లివీడు, పోతంపేట, గుర్ల మండలంలోని ఆనందపురం, తాటిపూడి, దత్తిరాజేరు మండలంలోని పెదమానాపురం, మరడాం, గంట్యాడ మండలంలోని పెణసాం, మెరకముడిదాం మండలంలోని ఇప్పలవలస, చీపురుపల్లి మండలంలోని ఇటకర్లపల్లి, గొల్లలములగాం, గరివిడి మండలంలోని శివరాం ,దేవాడ గ్రామాల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలను అధికారులు, ప్రజాప్రతినిధులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్


దత్తిరాజేరు:పెదమానాపురంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రాజేశ్వరి


గుర్ల: ఆనందపురంలో మహిళకు కులధ్రువీకరణ పత్రం అందజేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు


కొత్తవలస: కంటకాపల్లిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న నాయకులు, అధికారులు


గజపతినగరం రూరల్: మధుపాడలో ప్రజలకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ జ్ఞానదీపిక, జెడ్పీటీసీ తవుడు


గంట్యాడ: ధ్రువపత్రం అందజేస్తున్న ఎంపీపీ హైమావతి


లక్కవరపుకోట: మల్లివీడులో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు


బొండపల్లి: రాచకిండాంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు


చీపురుపల్లిరూరల్: జి.ములగాంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ


చీపురుపల్లిరూరల్: ఇటకర్లపల్లిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ శిరీష


చీపురుపల్లిరూరల్(గరివిడి): శివరాంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ శ్రీనివాసరావు


మెరకముడిదాం: ధ్రువపత్రాలు అందజేస్తున్న నాయకులు


జామి: కలగాడలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, జెడ్పీటీసీ సరయు

దిగజారుడు వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

- పవన్‌కు వలంటీర్ల హెచ్చరిక
- అనుచిత వ్యాఖ్యలపై భగ్గుమన్న వలంటీర్లు
- నిరసన ర్యాలీలు.. పవన్ దిష్టిబొమ్మల దహనం


శృంగవరపుకోట: ఎస్.కోట పోలీస్‌స్టేషన్‌లో పవన్‌పై ఫిర్యాదు చేస్తున్న వలంటీర్లు


గజపతినగరం: మానవహారంగా ఏర్పడిన వలంటీర్లు

శృంగవరపుకోట: జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ గ్రామ వలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసన పెల్లుబికింది. పవన్ తీరుపై వలంటీర్లు భగ్గుమన్నారు.ఎస్.కోట పట్టణంలో మంగళవారం నిరసన నిరసన గళం విప్పారు. వలంటీర్లు ర్యాలీగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తమపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పవన్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ తారకేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. అనంతరం స్థానిక దేవీ జంక్షన్‌కు చేరుకుని పవన్ దిష్టిబొమ్మలను దహనంచేసి, మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో చంద్రబాబు కూడా తమపై అనుచితంగా మాట్లాడారని, ఇప్పుడు పవన్ అదే తీరుగా మాట్లాడటం బాధగా ఉందన్నారు. కోవిడ్ సమయంలో తమ ప్రాణాలుపణంగా పెట్టి ప్రజలకు మందులు, కూరగాయలు పంపిణీ చేయలేదా..?ప్రభుత్వాలు ఇచ్చిన సరుకులు, మందులు పంపిణీ చేసిన విషయం మరిచారా అని ప్రశ్నించారు. సినిమా షూటింగ్‌ల ఖాళీ సమయాల్లో వచ్చి రాజకీయాలు చేసే మీకు వాస్తవాలు ఎలా తెలుస్తాయని పవన్‌పై మండిపడ్డారు. దిగజారుడు వాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని, తాట తీస్తాం అంటూ హెచ్చరించారు.

వైఎస్సార్‌సీపీ నేతల సంఘీభావం

వలంటీర్లకు ఎమ్మెల్యే కడుబండిశ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వలంటీర్లు స్వార్థం లేకుండా సేవా దృక్పథంతో పనిచేస్తున్నారన్నారు. అటువంటి వారిపై పవన్ కల్యాణ్ దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. వలంటీర్లకు పవన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమా ర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ రహ్మాన్, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ,మండల జేసీఎస్ ఇన్‌చార్జి వాకాడ సతీష్, నాయకులు పి.జగదీష్, కె.పాల్‌కుమార్, మోపా డ కోటి, డి.పార్వతి,ఎస్.కోట పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మా జోలికి వస్తే ఖబడ్దార్

గజపతినగరం: మా జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను వలంటీర్లు హెచ్చరించారు. వలంటీర్ వ్యవస్థపై ఏలూరు సభలో పవన్ చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ మండల కేంద్రంలోని నాలుగురోడ్ల కూడలిలో మండలానికి చెందిన వలంటీర్లు మంగళవారం నిరసన తెలిపారు. పవన్ దిష్టిబొమ్మలను, ఫ్లెక్సీలను దహనం చేశారు. పవన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

పవన్ కల్యాణ్‌కు వ్యవస్థలపై అవగాహన లేదు

- ‘గడప గడపకు మన ప్రభుత్వం’లో ఎమ్మెల్యే కడుబండి


మహిళకు పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

లక్కవరపుకోట: ప్రజాస్వామ్యం, వ్యవస్థలపై జనసేన అధినేత, సినీనటుడు పవన్‌కల్యాణ్‌కు కనీస అవగాహన లేదని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పోతంపేట గ్రామంలో మంగళవారం ‘గడప గడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. మండల, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేద, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను ఆరా తీశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వలంటీర్లపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కరోనా అంతటి విపత్కర పరిస్థితిలోనూ ప్రాణాలకు తెగించి వలంటీర్లు సేవలందించారని గుర్తు చేశారు. ప్రతీ గడపకూ వెళ్లి ప్రజల యోగక్షేమాలను తెలుసుకుని, మందులు ఇతర సహాయం అందించిన వలంటీర్‌ల గురించి అవగాహన లేక పవన్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్టు చదువుతూ సినిమాల్లో ఊగిపోయినట్లు జనాల మధ్య ఊగిపోతే ప్రజలు హర్షించరని అన్నారు. రాష్ట్రంలో సుమారు నాలుగ లక్షల పైచిలుకు వలంటీర్లు ఉన్నారని, వారంతా తిరగబడితే పవన్‌కల్యాన్ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, పోతంపేట, రేగ,చందులూరు ఎంపీటీసీలు భూమిరెడ్డి స్వామినాయుడు, బొడ్డు గణపతి, యడ్ల కిశోర్, వైఎస్సార్‌సీపీ నాయకులు శీర తాతబాబు,శీ ర కృష్ణ, కిత్తన్నపాత్రుడు, గండి పైడిరాజు, లెక్కల వీరబాబు పెదిరెడ్ల వెంకటేష్, పిల్లల జ్యోతీరామ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా..


వంగరలో మహిళలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

దత్తిరాజేరు: ప్రజాసమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా ‘గడప గడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మంగళవారం సాయంత్రం వంగరలో సర్పంచ్ డి.ఎస్.ఏ.నాయుడు, టెలికాంఅడ్వయిజరీ మెంబర్ దత్తి చిరంజీవి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ సురేష్‌బాబుతో కలిసి ‘గడప గడపకు మన ప్రభుత్వం’ ని ర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించి గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్నారు. ఇళ్లు, సీసీ రోడ్లు కావాలని పలువురు కోరడంతో వెంటనే మంజూరు చేశారు. వంగర పంచాయతీ మధుర గ్రామం ముద్దానపేటకు జోరుగా ప్రవహిస్తున్న ఏడొంపుల గెడ్డను దాటుకొ ని ఎమ్మెల్యే, నాయకులు వెళ్లారు. అక్కడి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే గతంలో ఇచ్చిన మాటప్రకారం పెదమానాపురం నుంచి ముద్దానపేటకు కోటి నాలుగు లక్షల రూపాయలతో రోడ్డు పనులు ప్రారంభించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ముద్దానపేటలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, ఇంటింటికీ తాగునీరు సరఫరాకు ఎమ్మె ల్యే హామీ ఇచ్చారు. ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు,జెడ్పీటీసీ రాతురాజేశ్వరి, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు అప్పలనాయుడు, రమేష్,ఏఎంసీ వైస్ చైర్మన్ మండల శ్రీను, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కడుబండి రమేష్ నాయుడు,జేసీఎస్ కన్వీనర్ ఫణీంద్రుడు, వింధ్యవాసి సర్పంచ్‌చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నేడు పెదకాదలో..

దత్తిరాజేరు:పెదకాద గ్రామంలో బుధవారం సాయంత్రం ‘గడప,గడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం తెలిపారు.ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య ఎమ్మెల్సీ సురేష్‌బాబు పాల్గొంటారని, అధికారులు హాజరుకావాలని కోరారు.

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి

గజపతినగరం: బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సామాజిక పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ పిలుపు నిచ్చారు. బాల్యవివాహాలతో కలిగే అనర్థాలు,రక్తహీనత సమస్య, పౌష్టికాహారం ఆవశ్యకత, జంక్ ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు, లింగవివక్ష తదితర అంశాలపై మండలంలోని పురిటిపెంట బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు మంగళవారం అవగాహన కల్పించారు. బాల్యవివాహాలకు పేదరికం, నిరక్షరాస్యత,అవగాహన లోపమే ప్రధాన కారణాలని అన్నారు. బాల్యవివాహాలు ఎక్కడ జరిగినా 112 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. హెచ్‌ఎం రమేష్ పాల్గొన్నారు.

చోడి సాగును పెంచండి

గంట్యాడ: చోడి పంట దిగుబడులు బాగున్నాయని, మార్కెట్‌లో రాగులకు డిమాండ్ ఉన్నందున చోడి పంట సాగును పెంచాలని ఏపీ సీడ్స్ ఎండీ శేఖర్ బాబు పేర్కొన్నారు. మండలంలోని కొర్లాం రైతు భరోసా కేంద్రంలో రైతులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఏపీ సీడ్స్ ద్వారా విత్తనాలు సకాలంలో అందుతున్నాయా, నాణ్యంగా ఉన్నాయా లేవా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఏడాది నుంచి నువ్వు విత్తనాలు అందిస్తామని తెలిపారు. విత్తనాలు తీసుకున్న తర్వాత మొలక శాతం పరీక్ష చేయించుకోవాలని సూచించారు. అనంతరం వసాది గ్రామంలో జీలుగు, కట్టిజనుము పచ్చిరొట్ట పైర్లను పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి వి. తారకరామారావు, ఏఓ శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.